# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 23 జనవరి 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 148

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




స్వల్పంగా దిగివచ్చిన బంగారం ధరలు

# ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

**బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ**



కొమురం భీం: ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ధి దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాడుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్మమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

# ఏఐ ఆవిష్కరణలు.. అమలుకు ఐకమ్?



**ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సిఎం రేవంత్ భేటీ**
**తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వివరించిన సిఎం**
**3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌పై వివరణ**
**హైదరాబాద్‌లో ఫ్యాలో అప్ సదస్సు నిర్వహణకు విజ్ఞప్తి**

**హైదరాబాద్:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంఎండీ జెరెమి జ్గన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గంన్స్, అ4ఎఖీ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు. ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో-అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగంలో ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలనే ఆలోచనను పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని,సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్, లక్ష్యాలను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు వివిధ కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమిజ్గ్గ÷న్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని అభిప్రాయపడ్డారు.

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్స్కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన తెలంగాణ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ అదేనని గుర్తు చేశారు. ఆదర్శవంతమైన మోడల్గా గుర్తింపు సాధించిందన్నారు. పరిశ్రమల అభివృద్ధి ప్రణాళికలో ఉత్తమ పద్ధతులపై అ4ఎఖీ చేస్తున్న పరిశోధనల సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వంతో పంచుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మూడు జోన్ల నమూనాను విశ్లేషించారు. ఆర్థిక అభివృద్ధి వ్యూహంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటును వివరించారు. ఇది నెట్-జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుగా, దేశంలో సుస్థిర అభివృద్ధికి రోల్ మోడల్ సిటీగా నిలుస్తుందన్నారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఏరోస్పేస్, డిఫెన్స్, బయో-డిజైన్, సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాల్లో హైదరా బాద్కు ఉన్న అనుకూలతలను వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు.

# అటెన్షన్ డైవర్షన్ స్కీమ్

## కెటిఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం



హైదరాబాద్: కెటిఆర్‌కు సిట్ నోటీసులపై బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఇదంతా కేవలం డైవర్షన్ స్కీమ్ అంటూ విమర్శలు గుప్పించారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పలేక .. నిన్న నాకు, ఇవాళ కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు వెంట పడుతూనే ఉంటామన్నారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా సీఎం ను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. బామ్మర్ది బాగోతం బయటపెట్టడంతో ఈ నోటీసులు ఇస్తున్నారని అన్నారు. రెండేళ్ల క్రితం నుంచి సడీచప్పుడు లేకుండా ఇప్పుడే నోటీసులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు కాంగ్రెస్ సర్కారు నాటకమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్వజమెత్తారు.పాలన గాలికి వదిలి సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు ఇవి. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని ప్రజల కర్మానికి వదిలేసి దావోస్, అమెరికా పర్యటన పెట్టుకున్నారు. సర్కారు డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పసలేదని న్యాయస్థానాలు తేల్చి చెప్పినా.. కాంగ్రెస్ ప్రభుత్వం మొగలి రేకులు సీరియల్ నడిపిస్తోంది. రేవంత్‌రెడ్డి విదేశాల్లో విహరిస్తూ అక్కడి నుంచి వచ్చే వరకు ఈ సీరియల్ నడిచేలా ఎ÷-లాన్ చేసినట్లు అనిపిస్తోంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని ప్రభుత్వ శాఖల వెన్ను విరిచారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదం అని నిరంజన్‌రెడ్డి అన్నారు. రెండేళ్ల క్రితం నమోదైన కేసులో కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చిందని బీఆర్ఎస్ నేత సోమా భరత్ విమర్శించారు.

'నోటీసు ఇచ్చి .. విచారణకు వచ్చేందుకు కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వలేదు. రెండ్రోజుల క్రితం మరో సీనియర్‌నేత హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చారు. కేవలం ప్రశ్నిస్తున్న పార్టీ లక్ష్యంగానే నోటీసులు ఇస్తున్నారు. సిట్ ఎందుకు వేశారో కూడా తెలియదు. ఒక పద్ధతి లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ అక్రమాలను బయటపెడుతుంటే నోటీసులు ఇస్తున్నారు. విచారణకు కేటీఆర్‌తో పాటు న్యాయవాదిని అనుమతించాలని కోరాం. సాక్షిగా విచారణ చేసినప్పుడు న్యాయవాదిని అనుమతించబోమని ఏసీపీ చెప్పారని భరత్ తెలిపారు.



# గ్రూప్-1పై తీర్పు వాయిదా

హైదరాబాద్: గ్రూప్-1 పై గురువారం తెలంగా హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్-1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్-1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది హైకోర్టు డివిజన్ బెంచ్. గత నెల 30 న పూర్తి వాదనలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఇవాళ నిర్ణయం వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది.



2లో..

# ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్

తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం

ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ధి

బోనస్ తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు

వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజామాబాద్,నల్లగొండ జిల్లాలు పౌర సరఫరాల ,నీటిపారుదల, వ్యవసాయ శాఖల విజయమన్న -మంత్రి ఉత్తమ్

# కోటప్పకొండను దర్శించుకున్న పవన్ కళ్యాణ్



2లో..

త్రికూటేశ్వరాలయాలంలో ప్రత్యేక పూజలు

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

# మేడారం జాతరకు రోడ్ల నిర్మాణం

రూ. 165 కోట్లతో రహదారుల పటిష్టత

418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం



2లో..

# సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం



2లో..

నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ

ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం

నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే.

## తిరుమలలో రథసప్తమి వేడుకలు

తిరుమల:తిరుమల శ్రీవారి సన్నిధిలో ఈనెల 25న ఆదివారం రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్.నాయుడు తెలిపారు. స్వామి దర్శనానికి 2.50 లక్షల మంది భక్తులు రథసప్తమి వేడుకలకు వస్తారని అంచనాతో ఏర్పట్లు చేశామని తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులతో కలిసి ఏర్పాట్ల వివరాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రథసప్తమి రోజున ఏడు వాహనసేవలపై మలయప్ప స్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమై.. రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో వాహనసేవలు ముగుస్తాయి. వైకుంఠ ద్వార దర్శనాలు, బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాం. అలాగే రథసప్తమి వేడుకలను కూడా వైభవంగా నిర్వహిస్తాం. రద్దీ దృష్ట్యా తిరుపతిలో 24 నుంచి 26 వరకు సర్వదర్శనం టోకెన్ల జారీ రద్దు చేశామని తెలిపారు. మాడవీధుల్లో 3,700 మంది శ్రీవారి సేవకుల సాయంతో 14 రకాల వంటకాలతో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశాం. 1,260 మంది పోలీసులు, 1200 మంది విజిలెన్స్ సిబ్బందితో భక్తులకు భద్రతా ఏర్పాట్లు చేశాం. ఆర్టీసీ బస్సుల ద్వారా 2,300 ట్రిపులు నడిచేలా ప్రణాళికలు రూపొందించాం. వాహనసేవల ముందు 56 కళా బృందాలతో ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు ఉంటాయి. అంతకుముందు తిరుమలలోని నాలుగు మాడవీధుల్లో తితిదే అధికారులతో కలిసి బీఆర్ నాయుడు తనిఖీలు చేశారు. రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల సౌకర్యాలపై తితిదే, విజిలెన్స్ అధికారులతో చర్చించి, పలు సూచనలు చేశారు.

## క్రెడిట్ లేని వ్యక్తి..క్రెడిట్ చోరీ గురించి మాట్లాడడమా

అమరావతి: క్రెడిబిలిటీ లేని వ్యక్తి జగన్ అని, ఐదేళ్ల పాలనరాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన క్రెడిట్ చోరీ అనటం విడ్డూరంగా ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఎద్దేవా చేశారు. తన బురదను ఎదుటివారిపై వేసే ప్రయత్నాలు జగన్ ఇంకా మానట్లేదని దుయ్యబట్టారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి.. ఈడీ వద్దకు వెళ్లి ఏం చెప్పారో అన్న భయంతో జగన్ ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. మద్యం కుంభకోణంలో ఈడీ వద్ద విజయసాయి తన పేరు ఎక్కడ చెప్పారో అనే భయంతో ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతత కోల్పోయిన జగన్.. తన బాధను ప్రజల బాధగా చిత్రీకరిస్తూ.. ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. పాస్ పుస్తకాలపై రూ.700కోట్లు ఖర్చు పెట్టి తన బొమ్మలు వేసుకునే హక్కు ఎవరిచ్చారని నిలదీశారు. ప్రజల ఆస్తుల మీద తన బొమ్మలు వేసుకునే అధికారం జగన్‌కు ఎక్కడిదని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా దోపిడీకి తెరలేపింది జగన్ అని ధ్వజమెత్తారు. రీ సర్వేకి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు తేడా తెలియకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సొంత బాబాయిని చంపిన వారిని తన పార్టీలో పెట్టుకున్న వ్యక్తి జగన్ కాదా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ది తప్ప.. ప్రజా సంక్షేమం జగన్‌కు పట్టదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ ఘర్షణ జరిగినా దానికి రాజకీయ రంగు పులుముతున్నారు.. కులాలు, మతాల మధ్య కుంపట్లు పెడుతున్నారని మంత్రి పయ్యావుల విమర్శించారు.

## మేడారం జాతరకు రోడ్ల నిర్మాణం

ములుగు: ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు



మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి. ఇవే
కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని రూ. 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు రూ. 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాల పల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితోపాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమత్తులు చేపట్టడం జరిగింది. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా రూ. 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం, టాయిలెట్ తదితర సౌకర్యాలను కల్పించారు.

## ధాన్యం దిగుబడితో పాటు..కొనుగోలులోనూ రికార్డు

హైదరాబాద్: తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాళికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖ,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన



మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు పక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్ ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ కు బియ్యాన్ని ఎగుమతి చెసేందుకు కుడా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు పక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 38,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం కుడా ఒక అరుదైన రికార్డే అని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో సంచలనాత్మక ఫలితాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ
విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం 3.17 కోట్ల మందికి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,అంటే రాష్ట్ర జనాభాలో 85? లబ్ది పొందుతున్నారని ఆయన వివరించారు.అర్హులైన ప్రతి లబ్దిదారుకు నెలకు ఆరు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. సన్నబియ్యం పంపిణీ మీద 13,650 కోట్లు ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు. ÷-రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న నాణ్యతా లోపాలు గుర్తించడంతో పాటు అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలి పోయే విధానానికి క్లళెం వేసి నాణ్యతా ప్రమాణాలపై కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చామన్నారు. ధాన్యం కొనుగోళ్ల పక్రియ సీజన్ కు సీజన్ కు పెరుగుతున్న నేపద్యంలో అందుకు అనుగుణంగా నిల్వ చేసేందుకు మౌలిక సదుపాయాల ఆధునీకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ధాన్యాన్ని నిల్వచేసే గోదాముల సామర్ధ్యం 29 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పరిమితము అయ్యిందని,ఈ గోదాములను భారత ఆహార సంస్థ,రాష్ట్ర గోదాముల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతుందని అయితే నాణ్యతా లోపాలతో నిల్వ ఉంచిన బియ్యం చేడి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. ÷లిందప్రభుత్వం సహకారంతో పాటు ప్రవైట్ సంస్థల భాగస్వామ్యం తో ధాన్యం నిలువ ఉంచే గోదాములను సైలో పద్దతిలో ఆధునికరించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.. ఆధునికీకరణతో తేమ శాతం నియంత్రణలో ఉండడంతో పాటు నష్టానివారణ చర్యలు చేపట్టవచ్చున్నారు. అయితే ప్రారంభంలో ఆధునీకరణకు ఖర్చు ఎక్కువే అయినప్పటికీ నిల్వ చేసిన బియ్యం చెడిపోకుండా ఉంటే అది ప్రయోజనం కలిగిస్తుందన్నారు. బీహార్ వంటి రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికులపై తెలంగాణా రాష్ట్రంలో

## ఇందూరు గడ్డపై కమల వికాసం తథ్యం.

**కేంద్ర పథకాలతో సోకులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.**
**అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ.**

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్లో కమలం వికసిస్తుందని ఇందూరు గడ్డపై కాషాయ జెండా రెపరెపలాడుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం కార్పొరేషన్ పరిధిలోని 43, 52, 28, 51, 14 మరియు 15వ డివిజన్ లలో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత భారతదేశం తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని, ప్రపంచంలోని అనేక దేశాల్లో యుద్ధ వాతావరణం నెలకొని ఆర్థికంగా చతికిలబడిపోయాయని అన్నారు. ఆ దేశాల్లో జీవిస్తున్న ప్రజల ప్రాణాలకు రక్షణ కూడా లేకుండా పోయిందని అన్నారు. కానీ మోడీ నాయకత్వంలో ఉన్న భారతదేశం తిరుగులేని శక్తిగా విశ్వగురువుగ ఎదుగుతుందన్నారు. ప్రధాని మోదీ పాలనలో దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన, సనాతన ధర్మం రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. భారతీయులంతా బిజెపి వైపు ముగ్గు చూపుతున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సాధించిన తిరుగులేని విజయమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం, ఇంటింటికి మంచినీరు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరియు రేషన్ కార్డులు ఇలా ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, కానీ అంతా తామే చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం వింతగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మరియు టిఆరచవతీతీచస్ రెండూ కూడా కుటుంబ పార్టీలేనని, నిజమైన ప్రజాస్వామ్యంతో నడిచే బిజెపి పార్టీ మాత్రమే సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ మరియు సబ్ కా ప్రయాస్ అనే నినాదాలతో పనిచేస్తుందని అన్నారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించినప్పటికీ కేవలం రెండు, మూడు సీట్ల తేడాతో కార్పొరేషన్ సీటు కోల్పోయామని, అనైతిక హక్కులతో మేయర్ పీఠం దక్కించుకున్న ఎంఐఎం, టిఆరచవతీతీచస్ నగరానికి చేసిందేమీ లేదని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో బిజెపి తిరుగులేని విజయం సాధించి మేయర్ పీఠం కైవసం చేసుకుంటుందని, నగరాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ధన్ పాల్ దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ ఏఈ శంకర్ పాల్గొన్నారు.

## బాలికలను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి.

**కేజీబీవీ, మోడల్ స్కూల్స్ నిర్వాహకులకు కలెక్టర్ హితవు.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి 22 :**

కస్తుర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూల్స్ లో చదువుకుంటున్న ప్రతి బాలికను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతూ, వారి బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేయాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి నిర్వాహకులకు హితవు పలికారు. విధులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్ళను సాధికారతతో దీటుగా ఎదుర్కోవడం, బాలికల్లో మానసిక స్థైర్యం పెంపొందించడం, నాయకత్వ లక్షణాలను కలిగి ఉండడం తదితర అంశాలపై కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు, వార్డెన్లకు విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కపిల హోటల్ లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు. ఈ నెల 19 నుండి 23 వరకు ఐదు రోజుల పాటు ఆయా అంశాలలో అందిస్తున్న శిక్షణ గురించి విద్యా శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. క్షేత్రస్థాయిలో కేజీబీవీ బాలికలకు ఎదురైన పలు సున్నితమైన సమస్యలను పరిష్కరిస్తూ, వారిని మానసికంగా కుంగుబాటుకు గురి కాకుండా తీసుకున్న చర్యల గురించి ఈ సందర్భంగా పలువురు స్పెషల్ ఆఫీసర్లు ఆయా ఉదంతాల గురించి తెలియజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,




కేజీబీవీలు, మోడల్ స్కూళ్ళు బాలికల సామాజిక, మానసిక వృద్ధికి వికాస కేంద్రాలుగా దోహదపడాలని, కేవలం చదువులోనే కాకుండా అన్ని అంశాలలో విద్యార్థినులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని నిర్వాహకులకు ఉద్బోధించారు. బాలికలు అనేక సమస్యలతో సతమతం అవుతారని, వారి పట్ల ఆప్యాయతను చూపితే తమ ఇబ్బందులను నిర్భయంగా చెప్పుకుంటారని, తద్వారా వాటిని పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. విద్యార్థినుల మానసిక స్థితి, ప్రవర్తనను గమనిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. బాలికలపై లైంగికపరమైన దాడులకు సంబంధించిన కేసులలో ఎక్కువగా దగ్గరి సంబంధీకులే అఘాయిత్యాలకు ఒడిగడుతున్నందున, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ గురించి ప్రతి బాలికకు పరిపూర్ణమైన అవగాహన కల్పించాలన్నారు. సానుకూల దృక్పథంతో వారు ముందుకు సాగేలా విద్యార్థి దశ నుండి వారి ఆలోచనలను తీర్చిదిద్దుకునేలా కృషి చేయాలన్నారు. నేటి సమాజంలో బాలురు, బాలికలు అనే అంతరం చూపకుండా నైతికత, సత్ప్రవర్తన విషయంలో అమ్మాయిల తరహాలోనే అబ్బాయిలకు కూడా తల్లిదండ్రులు సమాన స్థాయిలో ఆంక్షలు అమలు చేయాల్సిన అవసరం ఉందని
కలెక్టర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కేజీబీవీలు, మోడల్ స్కూళ్ళలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ చూపుతానని, ఎలాంటి వసతులు కావాల్సి ఉన్నా తన దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలు కేజీబీవీ, మోడల్ స్కూళ్ళ నిర్వహణను మెరుగుపరుస్తూ, బాలికల అభ్యున్నతికి దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జీసీడీఓలు భాగ్యలక్ష్మి, సుకన్య, విజయలక్ష్మి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్స్ కేర్ టేకర్లు, వార్డెన్లు పాల్గొన్నారు.

## కోటప్పకొండను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

పల్నాడు: ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనానికి పవన్ వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.5 కోట్లతో చేపట్టిన కొత్తపాలెం-కోటప్పకొండ రోడ్డును ఆయన ప్రారంభించారు. కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, మధ్యాహ్న వేళ ప్రత్యేక పాదాభిషేక సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఫల ప్రసాదం సమర్పించారు. పాదాభిషేకానంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. కొటప్పకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు, దేవాదాయశాఖ ఆర్జేసి చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా తలపాగా చుట్టగా, ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఉత్తరద్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించారు. ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, మాజీ ఎమ్మెల్యేలు కిలారు రోశయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలానీ తదితరులు స్వామివారి పూజలో పాల్గొన్నారు.అంతకు ముందు కోటప్పకొండ పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుతో పాటు జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి కోటప్పకొండ ఆలయం వరకు ఆలయం నుంచి నూతన రహదారి ప్రారంభోత్సవం వరకు కూటమి పక్షాల కార్యకర్తలు రోడ్డుకి ఇరువైపులా నిలబడి పూలు, హారతులతో స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూనే ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ: తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు
రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్-సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే
భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.

## చదువులతల్లి సరస్వతి పుట్టిన రోజు

బాసర:మాఘ మాసం అంటేనే పర్వదినాలను మోసుకొచ్చేది. ఈ మాసంలో వచ్చే వసంత పంచమితో ఈ పర్వదినాలు ప్రారంభమవుతాయి. ఈ వసంత పంచమిని శ్రీపంచమి అని కూడా అంటారు. ఈ ఏడాది జనవరి 23న శుక్రవారం వసంత పంచమి వచ్చింది. సాక్షాత్తూ చదువుల తల్లి సరస్వతీ దేవి ఈ రోజే జన్మించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాలయాలు.. బాసర, వర్గల్, విజయవాడలోని కనక దుర్గమ్మ దేవాలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. ఈ రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే.. వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరతారని నమ్మిక. అందుకే ఈ రోజు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతారు. ఈ ఏడాది పంచమి తిథి జనవరి 23 శుక్రవారం తెల్లవారుజామున 2.28 గంటలకు ప్రారంభమవుతుంది. మర్నాడు అనగా.. శనివారం తెల్లవారుజామున 1.46 గంటలకు ముగుస్తుంది. సూర్యోదయం తిథిని ప్రామాణికంగా తీసుకుంటారు కనుక.. జనవరి 23న వసంత పంచమి జరుపుకోవాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 7:15 నుంచి మధ్యాహ్నం 12:33 గంటలలోపు సరస్వతీ పూజకు మంచి సమయమని భక్తులకు సూచిస్తున్నారు. పురాణాల ప్రకారం.. బ్రహ్మదేవుడు యావత్ సృష్టికి వాక్కును అందించడానికి సరస్వతీ దేవిని ఈ రోజే.. వసంత పంచమి వేళ సృష్టించారని చెబుతారు. అందుకే ఈ మాఘ శుద్ధ పంచమి సరస్వతీ దేవి జన్మదినంగా పరిగణిస్తారు. విద్యార్థినీ విద్యార్థులతోపాటు సంగీత, సాహిత్య కళాకారులకు ఈ శ్రీ పంచమి గొప్ప పర్వదినమని అభివర్ణిస్తారు. ఆ క్రమంలోనే తమ చిన్నారులతో అమ్మవారి దేవాలయాలకు తల్లిదండ్రులు తరలివెళ్తారు.
ఈ వసంత పంచమి వేళ జరిపే పూజల్లో పసుపు వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. పసుపు రంగు.. వసంతకాలం రాకకు సంకేతంగా భావిస్తారు. అలాగే మనలోని జ్ఞానానికి పసుపు వర్ణం సంకేతం. అందుకే ఈ రోజు సరస్వతీ దేవిని దర్శించుకునే భక్తులంతా పసుపు రంగు దుస్తులు ధరిస్తారు. అంతేకాకుండా ఈ రోజు పలు శుభకార్యాలకు అనుకూలమైన తిథి అని పండితులు వివరిస్తారు.

వేగుచుక్క

# కేటీఆర్‌పై వేధింపులు ఆపాలి



రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా కక్ష సాధింపు చర్యలకే పరిమితమైందని బీఆరస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ విమర్శిం చారు. హరీశ్‌రావును, కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ సిట్ నోటీసులు పంపడం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యే అని అన్నారు. బొగ్గు కుంభకోణం మంటల నుండి తన కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్‌రెడ్డి ఆడుతున్న డ్రామా అని ఎద్దేవా చేశారు. తన ఒంటికి అంటుకున్న బొగ్గు మరకలను కేటీఆర్‌కు పంపిన నోటీసు కాగితాలతో తుడిచేసుకోవాలని చూడటం ఆయన వెర్రితనమని అన్నారు. వేల కోట్ల రూపాయల బొగ్గు స్కామ్ రాష్ట్రాన్ని కుదిపేస్తున్నది. దీనిపై ప్రజల్లో జరుగుతున్న చర్చను దారి మళ్లించడానికి, పాతబడి తుప్పు పట్టిన ఫోన్ ట్యాపింగ్ అస్త్రాన్ని రేవంత్‌రెడ్డి మళ్ళీమళ్ళీ ప్రయోగిస్తున్నారని తెలిపారు. అందుకే ఆయనకు డైవర్షన్ కింగ్ అనే బిరుదు వంద శాతం సరిపోతుంది. ఇప్పటికైనా ఈ చిల్లర రాజకీయాలు, డ్రామాలు కట్టిపెట్టి ప్రజలకు మేలు చేసే పనుల మీద దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## నైనీ కోల్ టెండర్ల ఎఫెక్ట్.. సింగరేణి కేంద్ర బృందం

తెలంగాణలో సింగరేణి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల విషయం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నైనీ కోల్ బ్లాక్ వివాదం పై విచారణకు కేంద్ర బృందాన్ని సింగరేణికి పంపిచనున్నట్లు తాజాగా ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతో కేంద్రం బృందం.. తెలంగాణలో పర్యటించనుంది. కాగా, నైనీ కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు.. ఇద్దరు సభ్యుల కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించ నుంది. ఈ వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలను, ఇతర అంశాలపైనా ఈ బృందం సింగరేణి అధికారులతో కలిసి విచారించనుంది. ఈ బృందంలో కేంద్ర బొగ్గు శాఖ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, డైరెక్టర్ టెక్నికల్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు.

## జీవో 190ని పూర్తిగా అమలు చేయాలి..



రాష్ట్రంలో 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగేలా ఇచ్చిన జీవో 190 ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని టీపీయూఎస్ ప్రభుత్వాన్ని కోరింది. టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వొద్నాల రాజశేఖర్, తెల్కలపల్లి పెంటయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ హన్మంత్ రావులు గురువారం సచివాలయ ంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. జీవో 25 తో ముడిపెట్టకుండా ఆ జీవో ను ప్రత్యేకంగా అమలు చేయాలని పేర్కొన్నారు. 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు తాత్కాలిక ఉపశమనం కోసం ప్రభుత్వ ం చేసిన 190 జీవో ను వెంటనే అమలు పరచాలని కోరారు.

## బీఆర్ఎస్ హయాంలోనే సింగరేణి అప్పులు పెరిగాయి



హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆరస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారు" అని కేంద్ర మంత్రి విమర్శించారు.

# తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్‌కు అపూర్వ స్పందన

దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2026 సమావేశాల్లో తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ కు అంతర్జాతీయ స్థాయిలో అపూర్వ స్పందన లభించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం పలు ప్రతిష్ఠాత్మక సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది.

బ్రిటన్‌కు చెందిన ప్రముఖ విద్యా, పబ్లిషింగ్ సంస్థ పియర్సన్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణలో ఏర్పాటు కానున్న గ్లోబల్ ఏఐ అకాడమీకి పియర్సన్ సహకారం అందించనుంది. ఏఐ శిక్షణ, పాఠ్య ప్రణాళిక, లెర్నింగ్ కంటెంట్, అంచనా విధానాలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్లలో తన నైపుణ్యాన్ని పియర్సన్ ఉపయోగించనుంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... యువతకు ఏఐ శిక్షణ అందించి భవిష్యత్ తరాలకు నైపుణ్యం కలిగిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు. ఎంఓయూ కుదుర్చుకున్న బృందాన్ని ఆయన అభినందించారు.

ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఏఐ సిటీ నిర్మాణానికి అవసరమైన పూర్తి స్థాయి ఎకోసిస్టమ్ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని ప్రముఖ టెక్ కంపెనీలు ఉన్నాయని, ప్రతిభ, మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక ప్రధాన



కార్యదర్శి (ఐటీ, పరిశ్రమలు) సంజయ్ కుమార్ మాట్లాడుతూ, పియర్స న్‌తో కలిసి ఉన్నత నైపుణ్యాల కలిగిన మానవ వనరుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

ప్రాజెక్టు త్వరితగతిన అమలుకు అవసరమైన అనుమతులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. జార్జ్ యూని వర్సిటీకి చెందిన ఏఐ కోల్యాబ్ సంస్థతో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా ఆరోగ్య రంగంలో ఏఐ ఆధారిత పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాల్లో అనువర్తిత పరిశోధనలకు ఇది దోహదపడనుంది. అలాగే దుబాయ్ మల్టీ కమోడిటీస్ సెంటర్ తో కుదిరిన ఎంఓయూ ద్వారా స్టార్టప్ల అభివృద్ధికి అవకాశాలు అన్వేషించనున్నారు. రెండు దేశాల మార్కెట్లు, ఎకోసిస్టమ్లపై అవగాహన కల్పించడంతో పాటు, అంతర్జాతీయ సదస్సులు, కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలించనున్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో సాందీపని ప్రభంజనం.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి**

తెలంగాణ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ సెమిస్టర్ 1, 3, 5 ఫలితాలలో సాందీపని డిగ్రీ కళాశాల అత్యుత్తమ ఫలితాలను, ర్యాంకులను సాధించింది. సెమిస్టర్ -1 బీకాం (సీఏ) విభాగంలో ఫర్హానా బేగం 9.88 ఎస్ జిపిఎ, బీబీఏ విభాగంలో ఎస్. ప్రత్యూష మరియు ఎం. అక్షిత్ రెడ్డి 9.6 ఎస్ జిపిఏ, సెమిస్టర్ -3 బీఎస్సీ(ఎన్ జెడ్ సి) విభాగంలో అఫెరా మలక్ 9.72 ఎస్ జిపిఏ,సెమిస్టర్ - 5 బీకాం (సిఏ) విభాగంలో నాదేరా షిఫా 9.72 ఎస్ జిపిఏ, ముస్కాన్ ఫాతిమా 9.60 ఎస్ జిపిఏమొదలైన అత్యుత్తమ మార్కులను సాధించి యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారు. అలాగే తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు. సుమారు 600 మందికి పైగా వివిధ సబ్జెక్టులలో 10/10 గ్రేడ్ మార్కులను సాధించారు. అత్యుత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను సాందీపని డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఆర్ హరిస్మరణ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఎస్. సాయిబాబు, అకాడమిక్ ఇంచార్జ్ బి. మనోజ్ కుమార్ అభినందించారు.



## భారీ వర్షాలతో నీట మునిగిన కారు.. బీమా కంపెనీ పరిహారం చెల్లించాల్సిందే

హైదరాబాద్: ఇన్సూరెన్స్ సంస్థపై నమోదైన కేసులో రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ గురువారం కీలక తీర్పు వెలువరించింది. భారీ వర్షాల వల్ల టాటా నెక్సాన్ ఈవీ కారు బ్యాటరీ దెబ్బతిన్న ఘటనలో బీమా క్లెయిమ్ తిరస్కరించడం సేవాలోపమేనని, బ్యాటరీ రిప్లేస్‌మెంట్ ఖర్చు రూ.7.07లక్షలతో పాటు ఇతర మొత్తాలు చెల్లించాలని ఇన్సూరెన్స్ కంపెనీని ఆదేశించింది. దిల్‌సుఖ్‌నగర్‌లోని సీబీఎస్ ఏజెన్సీస్ (పార్టనర్‌షిప్ ఫర్మ్ ఈవీ నెక్సాన్ ఎక్స్‌జెడ్ ప్లస్ డార్క్ ఎడిషన్ ఎలక్ట్రిక్ కారును 2022 ఫిబ్రవరి 10 నుంచి వాడుతోంది. ఈ కారుకు ఏప్రిల్ 2023లో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ప్రైవేట్ కార్ స్టాండ్‌లోన్ ఓన్ డ్యామేజ్ పాలసీ తీసుకు న్నారు. ఇన్సూరెన్స్ మొత్తం రూ.13.84 లక్షలు. ఏప్రిల్ చివరి వారంలో భారీ వర్షాల వల్ల ఇంటి వద్ద పార్కింగ్‌లో ఉన్న కారు నీట మునిగి దెబ్బతినడంతో మే 4, 2023న తేజస్వీ ఆటోమొబైల్స్ అధీకృత సర్వీస్ సెంటర్‌కు తీసుకెళ్లారు. ఏబీఎస్ కంట్రోలర్ రిప్లేస్‌మెంట్‌కు రూ.20వేలు, బ్యాటరీ ప్యాక్‌లో నీరు లోపలికి వెళ్లడంతో మొత్తం బ్యాటరీ మార్చడానికి రూ.7, 07,589.75 ఖర్చవుతుందని ఎస్టిమేషన్ ఇచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీకి క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసుకున్నా సర్వేయర్ సరిగా అసెస్‌మెంట్ చేయకుండా 'డ్యామేజీలు యాక్సిడెంట్ కారణాలతో సరిపోలడం లేదు' అని జులై 31, 2023న క్లెయిమ్‌ను తిరస్కరించారు. ఫిర్యాది.. ఐఆర్?డీఏ గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినా లాభం లేకపోయింది. సీబీఎస్ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్టనర్ సంతోష్ దయానంద్ 2023 డిసెంబర్ 28న రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్?లో ఫిర్యాదు చేశారు. బ్యాటరీ, ఏబీఎస్, పార్కింగ్ ఛార్జీలు, హైర్ కారు ఖర్చులు, వ్యాపార నష్టం, మానసిక ఇబ్బందిని పరిగణనలోకి తీసుకుని రూ.17లక్షలకు పైగా పరిహారం ఇచ్చేలా ఆదేశించాలని కోరారు. విచారించిన కమిషన్.. బీమా కంపెనీ పాలసీ నిబంధనల్లో వరద నీటితో నష్టానికి మినహాయింపు లేదంటూ సర్వేయర్? సరిగా అసెస్‌మెంట్ చేయకుండా నేరుగా తిరస్కరించడం సేవాలోపమేనని స్పష్టంచేసింది. పార్కింగ్ ఛార్జీలు, అద్దె కారు ఖర్చులు, వ్యాపార నష్టం వంటివి డైరీ ఎంట్రీల మీద మాత్రమే ఆధారపడి ఉండటంతో ఆధారాలు సరిగా లేవని తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. బ్యాటరీ ఖర్చు రూ.7,07,589.75కి 9 శాతం వడ్డీ (కేసు ఫైల్ అయిన రోజు నుంచి తీర్పు అమలు వరకు) చెల్లించడంతో పాటు సర్వీస్? ఛార్జీలు రూ.20వేలు, మానసిక వేదనకు పరిహారంగా రూ.50వేలు, 45 రోజుల్లో చెల్లించాలని బీమా సంస్థను ఆదేశించింది.

# రైతులు లాభం వచ్చే పంటలను పండించాలి

రైతులు లాభం వచ్చే పంటలను పండించాలి ప్రపంచ వ్యాప్తంగా పండే ప్రతీ పంట పండించేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన 19వ గ్రాండ్ నర్సరీ మేళాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రకాల పండ్ల చెట్లు, పూలచెట్లతో పాటు రైతులు లాభం వచ్చే పంటలను పండించాలని సూచించారు. పచ్చదనాన్ని మరింత విస్తృతంగా అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రంలోని అన్నీ జిల్లా కేంద్రాల్లో నర్సరీ మేళాలు నిర్వహించాలన్నారు. నర్సరీలకు ప్రత్యేక ప్రోత్సాహం ఇచ్చి హైదరాబాద్‌లోనే కాకుండా పట్టణ వాసులందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఏ పంట పండినా ఆ పంటను మన రాష్ట్రంలో పండించేందుకు అనువైన వాతావారణం ఉందన్నారు. అకడమియా, ఆర్గానెట్ తదితర అన్ని రకాల పండ్ల చెట్లు, పూలచెట్లతో పాటు రైతులకు లాభం వచ్చే పంటలను రైతులు పండించుకునే ఏర్పాట్లు చేయాలన్నారు. ఇలాంటి నర్సరీలు రైతాంగానికి, పట్టణ వాసులకు ఉపయోగపడాలన్నారు. ప్రతీ ఏటా పెద్ద ఎత్తున గ్రాండ్ నర్సరీ మేళాను నిర్వహించేందుకు ప్రోత్సహించడం, అదేవిధంగా పండ్లు, పూలమొక్కలు, కూరగాయల మొక్కల నర్సరీలను ప్రోత్సాహించేందుకు హార్టీకల్చర్ డిపార్ట్‌మెంట్ కృషి చేస్తుందన్నారు. అనంతరం ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా వివరిస్తూ నర్సరీమేళాలో భారతదేశంలోని అన్ని పూలమొక్కలను అందుబాటులో ఉన్నాయని ఈనెల 26 వరకు మేళా ఉంటుందన్నారు. అన్ని రకాలు ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఫ్లవరింగ్, ఫ్రూట్స్, ఎక్సాటిక్ ప్లాంట్స్ అందుబాటులోకి



తీసుకురావడం జరిగిందన్నారు. మేళా ఇంచార్జీ ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ ఉదయం 9గంటల నుంచి రాత్రి 9 గంటలకు ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు.

# రూ.2.14 కోట్లు పోగొట్టుకుని గిలగిల

హైదరాబాద్: మహిళ ప్రొఫైల్ ఫొటోతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.2.14 కోట్లు కొట్టేశారు. సైబరాబాద్ సైబర్‌క్రై మ్ పోలీసుల కథనం ప్రకారం.. టీఎన్‌జీవో కాలనీకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ (44)కు గతేడాది డిసెంబరులో సామాజిక మాధ్యమాల ద్వారా ఓ మహిళ పరిచయమైంది. రోజూ మాట్లాడుకునే వారు. ఈ క్రమంలో తాను స్టాక్ ట్రేడింగ్ ద్వారా బాగా లాభాలు సంపాదిస్తున్నట్లు ఆ మహిళ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు చెప్పింది. అనంతరం మాయమాటలు చెప్పి, తనతో ఓ యాప్ డౌన్‌లోడ్ చేయించి రిజిస్ట్రేషన్ చేయించింది. గతేడాది డిసెంబరు 12న తొలిసారి రూ.31.5 లక్షలు పెట్టుబడి పెట్టగా.. లాభాలు వచ్చాయి. మరిన్ని పెట్టుబడులు పెడితే లాభాలు ఎక్కువగా వస్తాయని చెప్పగా.. రెండోసారి రూ.42.27 లక్షలు బదిలీ చేశాడు.

డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా, లాభంలో 30 శాతం పన్ను యూఏఈ ప్రభుత్వానికి కట్టాల్సి ఉందని.. మరింత పెట్టుబడులు పెట్టాలని సూచించారు. యాప్‌లో వర్చువల్‌గా కనిపించే లాభాలను నమ్మిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. ఆఫీసులో తోటి ఉద్యోగుల నుంచి రూ.90 లక్షలు రుణం తీసుకుని పంపాడు. కుటుంబసభ్యుల దగ్గర నగదు తీసుకోవడంతో పాటు కొన్ని ఆస్తులు అమ్మి మొత్తంగా 8 దఫాల్లో రూ.2.14 కోట్లు పంపాడు. డబ్బు విత్‌డ్రా కోసం ప్రయత్నించగా, అదనంగా రూ.68 లక్షలు కట్టాలని చెప్పడంతో మోసపోయినట్లు గుర్తించాడు. సదరు మహిళ ఫొటోను అంతర్జాలంలో పోస్టు చేసి వెతకగా, ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రొఫైల్ నుంచి సేకరించినట్లు తేలింది. నకిలీ ప్రొఫైల్ సృష్టించి మోసం చేసినట్లు తెలుసుకొని సైబరాబాద్? పోలీసులను ఆశ్రయించాడు.

## మేడారంలో హెలికాప్టర్ సేవలు ప్రారంభించిన మంత్రి సీతక్క



మేడారం మహా జాతరకు విచ్చేసే భక్తుల కోసం హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెలికాప్టర్ రైడ్‌ను మంత్రి సీతక్క గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి.. భక్తుల కోసం రెండు హెలికాప్టర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి మేడారం వరకు హెలికాప్టర్ రైడ్ కోసం రూ.35,999, మేడారం పరిసరాల్లో విహారానికి రూ.4800 ధర నిర్ణయించారు.

# డెస్టినేషన్ మీటింగ్ అడ్డలా మారింది

హైదరాబాద్: తెలంగాణలో బీఆరస్, కాంగ్రెస్ కావాలని బీజేపీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నా యని ఆరోపించారు రాష్ట్ర బీజేపీ చీఫ్ రామచందర్? రావు. సింగరేణి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల అవకతవకలపై విచారణ జరగాల్సిందేనని డిమాండ్? చేశారు. కాంగ్రెస్ నేతలు దావోస్ వెళ్లి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ తీరుపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్ర కమిటీ సభ్యులకు బాధ్యతలు అప్పగించి నాలుగు నెలలు పూర్తి, అనుబంధ విభాగాల పనితీరుపై ఆయన సమీక్ష చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర కమిటీ పనితీరుపై రామచందర్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం, రామచందర్ రావు మాట్లాడుతూ.. బీజేపీ అగ్రనేతలతో రెండు ఉమ్మడి జిల్లాలకు



ఒకటి చొప్పున ఐదు భారీ బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నాం. జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ లాంటి వారి సభల కోసం బీఎల్ సంతోష్‌కి ప్రతిపాదనలు పంపాం అని అన్నారు.

ఇదే సమయంలో తెలంగాణ రాజకీయాలపై స్పందిస్తూ..'సింగరేణి నైనీ కోల్ టెండర్ల విషయంలో రాష్ట్రం కోరితే సీబీఐ విచారణకు కేంద్రం సిద్ధంగా ఉంది. సీబీఐకి ఇస్తే 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరగాలన్నది బీజేపీ డిమాండ్. దావోస్ వెళ్లిన సీఎం రేవంత్ లాస్ట్ టైం వెళ్లినప్పుడు తెచ్చిన పెట్టుబడులు ఎక్కడ పెట్టారో చూపెట్టాలి. ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలి. దావోస్ వెళ్లి చేస్తున్నారు. మంచు చూడటానికి వెళ్లారా. దావోస్ డెస్టినేషన్ మీటింగ్ అడ్డలా మారింది. పెట్టుబడులు తేవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. రెండు దావోస్ పర్యటనల్లో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలి. కాంగ్రెస్, బీఆరస్ వైఫల్యం చెందాయి కాబట్టి ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు' అని చెప్పుకొచ్చారు.

వేగుచుక్క



# బర్త్ డే విషెస్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు తన భార్య నమ్రతా శిరోద్కర్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఒక ప్రేమపూర్వక సందేశాన్ని పంచుకున్నారు. ఆమె 54వ పుట్టిన రోజును పురస్కరించుకుని ఇవాళ పెట్టిన ఈ పోస్ట్, ప్రస్తుతం ఇంట ర్నెట్‌లో అభిమానుల మనసులను గెలుచుకుంటోంది. నమ్రత ఫొటోను షేర్ చేస్తూ, "హ్యాపీ బర్త్‌డే ఎనస్‌జీ... అన్నీ ఎంతో గ్రేస్, ప్రేమతో చూసుకుంటున్నందుకు ధన్యవాదాలు... ఇంతకంటే ఏమీ కోరుకోలేను" అని మహేశ్ రాశారు. ఈ పోస్ట్‌కు కామెంట్ల రూపంలో అభిమానులు, పలువురు ప్రముఖులు నమ్రతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం యావత్ భారత సినీ పరిశ్రమ ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్, ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రానున్న 'వారణాసి'లో నటిస్తున్నారు. ఈ సినిమా గురించి మహేశ్ మాట్లాడుతూ.. "ఇది నాకొక డ్రీమ్ ప్రాజెక్ట్. జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం. అందరూ గర్వ పడేలా చేస్తాను. ముఖ్యంగా నా డైరెక్టర్‌ను గర్వపడేలా చేస్తాను. 'వారణాసి' రిలీజ్ అయ్యాక, భారత దేశం మనల్ని చూసి గర్వపడుతుంది" అని అన్నారు. ఈ భారీ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





# హీరో ఎవరంటే?

విక్టరీ వెంకటేష్ హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సినిమా ' సంక్రాంతికి వస్తున్నాం '. 2025 సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘనవిజయం సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి, ప్రాంతీయ చిత్రాల్లో సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. ఇప్పుడీ చిత్రాన్ని హిందీలో రీమేక్ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ కథ నార్త్ ఆడియన్స్‌కి కూడా కనెక్ట్ అవుతుందని, హిందీలో రీమేక్ చేస్తున్నారు. బాలీవుడ్ నేటివిటీకి తగ్గట్లుగా మార్పులు చేసి త్వరలోనే సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నారు. బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్ హీరోగా 'సంక్రాంతికి వస్తున్నాం' హిందీ రీమేక్ తెరకెక్కనుంది. తెలుగులో వెంకటేష్ పోషించిన మాజీ పోలీస్ అధికారి పాత్రలో అక్షయ్ కనిపించనున్నారు. ఇక తెలుగులో ఐశ్వర్య రాజేష్ పోషించిన భార్య పాత్ర కోసం బాలీవుడ్ వెర్సటైల్ యాక్ట్రెస్ విద్యాబాలన్ ను ఎంపిక చేసినట్లు సమాచారం. అక్షయ్-విద్యాబాలన్ కాంబినేషన్ అనగానే హిందీ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మరో కీలకమైన పాత్ర కోసం టాలీవుడ్ హీరోయిన్ రాశీ ఖన్నాను చిత్ర బృందం ఖరారు చేసినట్లు టాక్.

# భలే ఉందే!





టాలీవుడ్ లోనూ మార్కెట్ ఏర్పరచుకున్న కోలీవుడ్ హీరో విశాల్?. ఆయన నటించే తమిళ సినిమాలను తెలుగులోనూ డబ్ చేసి రిలీజ్ చేస్తుంటారు. గతేడాది సెట్స్ మీదకు తీసుకెళ్లిన 'మకుటం' సినిమాని వివిధ కారణాలతో హోల్డ్ లో పెట్టారు. సుందర్? సి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రాన్ని ముందుకు తీసుకొచ్చారు. దీనికి 'పురుషన్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. తెలుగులో 'మొగుడు' అనే పేరుని ఖరారు చేశారు. 'మొగుడు' చిత్రంలో విశాల్ సరసన తమన్నా భాటియా హీరోయిన్ గా నటిస్తోంది. యోగిబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టైటిల్ ప్రోమోని రిలీజ్ చేశారు. దాదాపు 5 నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియో ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఇందులో విశాల్ – తమన్నా భార్యాభర్తలుగా కనిపించారు. తమన్నా టీవీలో సీరియల్ చూస్తూ తన భర్త విశాల్ కు ఆర్డర్స్ వేస్తుండగా.. భార్య చెప్పినట్లు నడుచుకుంటూ ఇంట్లో పనులు చేస్తున్నాడు విశాల్. సీరియల్ యాక్టర్ అయిన యోగిబాబు అప్పుడే ఆ ఇంటికి రావడంతో, ఆయనకు టీ పెట్టివ్వమని విశాల్ కు ఆర్డర్ వేస్తుంది తమన్నా. టీ పెట్టడానికి కిచెన్ లోకి విశాల్.. తనలోని మరో యాంగిల్ చూపించాడు. ఇంట్లోకి చొరబడిన రౌడీలను చితక్కొడుతున్నాడు. అయితే ఈ విషయం తన భార్యకు తెలియకుండా మేనేజ్ చేస్తున్నాడు. ఇదంతా చూసి యోగిబాబు షాక్ అవుతాడు. ఇలా 'మొగుడు' ప్రోమోతోనే సినిమా ఎలా ఉండబోతోందనేది హింట్ ఇచ్చారు. 'మొగుడులా ఉండటం ముఖ్యం కాదు.. మొగుడు మొగుడులా ఉండటమే ముఖ్యం. అర్థమైందా అత్తయ్యా' అంటూ సీరియల్? లో డైలాగ్?లు చెప్పిన యోగిబాబు.. 'మొగుడులా ఉండటం ముఖ్యం కాదు.. మొగుడు ఓర్పుగా ఉండటమే ముఖ్యం' అని విశాల్ తో చెప్పడం నవ్వులు పంచుతుంది. అలానే యోగిబాబు ముఖం మీద రక్తం మరకలు చూసి, టమోటా రసం అంటుకుందని తమన్నా చెప్పడం నవ్వులు పూయిస్తుంది. కామెడీ, యాక్షన్? మిక్స్ చేసి 'మొగుడు' చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ఈ ప్రోమో చూస్తే అర్థమవుతోంది. కాకపోతే యాక్షన్ ఇరగదీస్తున్న విశాల్.. తన భార్య తమన్నాకి ఎందుకు భయపడుతున్నాడు అనే పాయింట్ ఆసక్తికరం. విశాల్ – సుందర్. సి కాంబినేషన్‌లో ఇప్పటి వరకూ వచ్చిన మూడు సినిమాలూ మంచి విజయం సాధించాయి.

# యాక్షన్ థ్రిల్లర్!

కిచ్చా సుదీప్‌కి తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంది. అందువల్లనే అతని కన్నడ సినిమాలు తెలుగులోను విడుదలవుతూ ఉంటాయి. అలా కన్నడలో ఈ మధ్య కాలంలో ఆయన చేసిన 'మార్క్' సినిమా కూడా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విజయ్ కార్తికేయ దర్శ కత్వం వహించిన ఈ సినిమా, కన్నడలో డిసెంబర్ 25వ తేదీన విడుదలైంది. త్యాగరాజన్ నిర్మించిన ఈ సినిమా అక్కడ 50 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. జనవరి 1వ తేదీన ఈ సినిమా తెలుగు వెర్షన్ ను ఇక్కడి థియేటర్స్‌లో రిలీజ్ చేశారు. అయితే పెద్దగా పబ్లిసిటీ లేక పోవడం వలన, ఈ సినిమాను గురించి ఇక్కడ పట్టించు కున్నవారు లేరు. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ద్వారా పలకరించ డానికి సిద్ధమవుతోంది. ఈ నెల 23వ తేదీ నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. షైన్ టామ్ చాకో .. నవీన్ చంద్ర .. విక్రాంత్ .. యోగిబాబు ముఖ్యమైన పాత్రలను పోషించారు. మార్కండేయ ఒక పోలీస్ ఆఫీసర్. అయితే కొన్ని కారణాల వలన ఆయన సస్పెన్షన్ లో ఉంటాడు. అయితే 'మార్క్'గా ఆయన రౌడీల ఆటకట్టిస్తూనే ఉంటాడు. ఈ నేపథ్యంలోనే ఆయన ఒక మాఫియా ముఠాతో పెట్టుకోవలసి వస్తుంది. అప్పటి నుంచి ఆయన మరిన్ని సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుంది. అప్పుడు మార్క్ ఏం చేస్తాడు? తనకి ఎదురైన అవరోధాలను ఎలా అధిగమిస్తాడు? అనేది కథ. అజనీష్ లోక్ నాథ్ నేపథ్య సంగీతం .. యాక్షన్ సీన్స్ ఈ సినిమాకి హైలైట్ గా నిలిచాయనే ఒక టాక్ కన్నడ థియేటర్ల దగ్గర వినిపించింది.





# సర్‌ప్రైజ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇటీవల సంక్రాంతికి 'ది రాజా సాబ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ చిత్రానికి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రభాస్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఇప్పుడు అందరి దృష్టి సలార్:పార్ట్ 2 శౌర్యాంగ పర్వంపైనే ఉంది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనవరి 25న ఈ సినిమా నుంచి టీజర్ లేదా గ్లింప్స్ విడుదలవుతుందన్న ప్రచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అధికారిక ప్రకటన లేకపోయినా అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. మొదటి భాగం సృష్టించిన సంచలనం దృష్ట్యా, ఈ టీజర్ వస్తే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కెరీర్ ప్రస్తుతం పీక్ స్టేజ్‌లో కొనసాగుతోంది. వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఆయన, సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజా సాబ్'తో మరోసారి థియేటర్లను సందడిగా మార్చారు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ప్రభాస్ స్టామినా ఏమాత్రం తగ్గలేదని ట్రేడ్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. కంటెంట్ ఏదైనా, ప్రభాస్ పేరు ఉంటే ఓపెనింగ్స్ ఖాయం అన్న నమ్మకం మరోసారి రుజువైంది. ఇదే ఊపుతో ఆయన రాబోయే చిత్రాలతో రికార్డులను తిరగరాయ డానికి సిద్ధమవుతున్నారని అభిమానులు భావిస్తున్నారు.





# మరో విషాదం

దక్షిణాది ప్రముఖ గాయని ఎస్.జానకి ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆమె ఏకైక కుమారుడు మురళీకృష్ణ (65) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని గాయని కె.ఎస్.చిత్ర సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 'మేమంతా ఎంతో ఇష్టపడే సోదరుడు, మన ప్రియమైన జానకి అమ్మగారి ఏకైక కుమారుడు మురళీ ఆకస్మికంగా మరణం ఎంతో షాక్?కి గురి చేసింది. మంచి సోదరుడిని కోల్పోయాం. భరించలేని ఈ దుఃఖాన్ని, విషాదాన్ని అధిగమించేందుకు జానకమ్మకు ఆ భగవంతుడు అపారమైన శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. మురళీ ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నా' అని చిత్ర పోస్ట్‌లో పేర్కొన్నారు. మురళీకృష్ణ జానకి కుమారుడిగానే కాకుండా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన సుప్రసిద్ధ భరతనాట్య కళాకారుడు. శాస్త్రీయ నృత్యంలో మంచి ప్రావీణ్యం ఉన్న ఆయన, పలువురు విద్యార్థులకు శిక్షణ కూడా ఇచ్చారు. అంతేకాకుండా, నటనపై ఉన్న ఆసక్తితో 'వినాయకుడు', 'మల్లెపువ్వు' వంటి చిత్రాల్లో నటించారు. కన్నడ సినిమా 'కూలింగ్‌గ్లాస్'కు రచయితగానూ వర్క్‌చేశారు. మురళీ కృష్ణకు భార్య ఉమ, ఇద్దరు కుమార్తెలు వర్ష, అప్సర ఉన్నారు.

# తాను ప్రేమలో...



'జాతి రత్నాలు' సినిమాతో స్టార్‌డమ్ దక్కించుకున్న హైదరాబాదీ భామ ఫరియా అబ్దుల్లా ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. గ్లామర్‌కే పరిమితం కాకుండా నటన, డ్యాన్స్, ర్యాప్ సాంగ్స్‌తో మల్టీ టాలెంటెడ్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఫరియా..

తాజాగా తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా, తాను ప్రస్తుతం ప్రేమలో ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఒక హిందూ అబ్బాయితో డేటింగ్ చేస్తున్నానని, ఇండస్ట్రీలో ఉంటూనే కెరీర్‌వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేసుకోవడంలో తన ప్రియుడి మద్దతు ఎంతో కీలకమని వెల్లడించారు. ఫరియా మనసు దోచుకున్న ఆ వ్యక్తి సినీ పరిశ్రమకు చెందిన యంగ్ కొరియోగ్రాఫర్ కావడం విశేషం. ఇద్దరూ కలిసి పని చేస్తున్నామని, తనలోని డ్యాన్స్, మ్యూజిక్ టాలెంట్ ను బయటకు తీసుకురావడంలో అతని పాత్ర చాలా ఉందని ఫరియా తెలిపారు. మతభేదాలపై వస్తున్న ప్రశ్నలకు కూడా ఆమె స్పష్టతనిచ్చారు. తాను ముస్లింను అయినప్పటికీ, హిందూ యువకుడితో ఉన్న ఈ బంధాన్ని కేవలం లవ్ అఫైర్‌గా చూడట్లేదని, ఇది ఒక బలమైన పార్ట్‌నర్‌షిప్ అని చెప్పారు. వరుస సినిమాలతో కెరీర్‌లో జోరు కొనసాగిస్తున్న ఫరియా.. తన ప్రేమ, వ్యక్తిగత జీవితంపై చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.